క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: మున్సిపాలిటీలోని పదో వార్డుకు చెందిన యువశక్తి యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సిలివేరు శేఖర్, అధ్యక్షుడిగా ఐలాపురం నరేష్, ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె.ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శిగా మద్ది మధు, కార్యనిర్వహణ అధ్యక్షుడిగా గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శిగా చింతపల్లి ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా గూడ సాయికిరణ్, కోశాధికారిగా సిలివేరు పరమేష్, సభ్యులుగా బొడ్డుపల్లి శ్రీను, బెల్లం నవీన్, బొడ్డుపల్లి ఉపేందర్, గూడ శ్రీకాంత్, గణేశ్, వరప్రసాద్, సలహాదారులుగా బెల్లం క్రాంతికుమార్, నిమ్మనగోటి శ్రీనివాస్, ఆవుల మహేష్, ఏరుకొండ వెంకన్న, సాయినోజు శివ, యాదాసు నరేందర్‌లు ఎన్నికయ్యారు.

పుస్తకాల బహూకరణ



పుస్తకాలు బహూకరిస్తున్న పూర్వ విద్యార్థి

నకిరేకల్ : మండలంలోని చందంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఆదివారం ఆ పాఠశాల పూర్వ విద్యార్థి హైదరాబాద్‌లోని కోటి సెన్సస్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ వీపూరి శ్రీకాంత్ వివిధ రకాల కథలు, సైన్స్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో పుస్తక పఠనం అలవాటుగా మారితే భవిష్యత్‌లో ఉన్నత విద్యలో రాణించడంతోపాటు దేశానికి అవసరమైన మేధావులుగా ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కనుకుంట్ల నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాయింట్ సెక్రటరీగా కృష్ణ



గట్టుప్పల్ : తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా గట్టుప్పల్ మండల కేంద్రంలోని మీసేవ ఆపరేటర్ చెరుపల్లి కృష్ణ నియమితులయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో చెరుపల్లి కృష్ణను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొత్త కిరణ్‌కుమార్ తెలిపారు.

విరాళాల సేకరణ



విరాళాలు అందించాలని ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న గ్రామస్తులు

మునుగోడు: మండలంలోని గూడపూర్ గ్రామంలో వీధి కుక్కల నివారణకు గ్రామస్తులు విరాళాలు అందించాలని కోరుతూ ఆ గ్రామ యువకులు ఆదివారం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఆ నిధులతో గ్రామంలోని కుక్కలను పట్టించి నల్లమల అడవుల్లో వదిలేయనున్నట్లు ఆ గ్రామ డెవలప్‌మెంట్ ఫోరం సభ్యులు తెలిపారు.

పోలీసుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పోలీసులు, కుటుంబ సభ్యులు

కనగల్: పోలీస్ కానిస్టేబుళ్లుగా 1983 మార్చి బ్యాచ్‌లో ఉద్యోగం సాధించినవారు ఆదివారం కనగల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడిపారు. ఉద్యోగులందరికీ శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌కే నజీర్, ఎండీ గౌసోద్దీన్, ఎండీ యూసుఫ్ జానీ, ఏ.మధుసూదన్‌రెడ్డి, ఎస్‌కే నసీర్, అబ్దుల్లా, జిలాని, ఎండీ గౌస్, టీ.అచ్యుతం, యాదగిరి, ఓ.మధుసూదన్‌రెడ్డి, పి.అమృతయ్య పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టాలి

చిట్యాల: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు సేవా కార్యక్రమాలు చేపట్టాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నర్సింహ, చిట్యాల మండల అధ్యక్షుడు పీక వెంకన్న కోరారు. చిట్యాలలో ఆదివారం జరిగిన బీజేపీ మండల సేవా పక్షం కార్యశాల కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రక్తదాన శిబిరాలు, ప్రతిభ గల దివ్యాంగులకు సత్కారం, ప్రతి బూత్‌లో మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పున్న విష్ణు, ఆకుల వెంకన్న, నాయకులు గోపాల్‌రెడ్డి, వరికుప్పల నర్సింహ, అశోక్, నరేంద్రచారి, కోటేష్, సాయికిరణ్, మహేష్ పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

- సర్వారం స్కూల్‌లో పెరిగిన ఎన్‌రోల్‌మెంట్
- దాతల సహకారంతో వసతుల కల్పన
- విద్యార్థినులకు కరాటేలో శిక్షణ



సర్వారం పాఠశాల



పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుడు

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, నాణ్యమైన భోజనం వంటి వసతులు కల్పిస్తోంది. అయినప్పటికీ చాలా పాఠశాలల్లో విద్యార్థులు చేరడం లేదు. ప్రైవేట్ పాఠశాలల్లో చేరడానికే విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. కానీ తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో మాత్రం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు.

ముందస్తు బడిబాట

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే నాణ్యమైన విద్య అందిస్తామని పాఠశాల ఉపాధ్యాయులు ముందస్తుగా ఏప్రిల్ మాసంలోనే సర్వారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ముందస్తు బడిబాట నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వివరించారు.

పెరిగిన విద్యార్థుల సంఖ్య

తిప్పర్తి మండలంలోని సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ప్రస్తుత విద్యా సంవత్సరంలో భారీగా పెరిగింది. గత విద్యా సంవత్సరంలో 90 మంది విద్యార్థులు ఉండగా.. ప్రస్తుతం 130 మంది విద్యార్థులు ఉన్నారు. సుమారు 40మంది విద్యార్థులు పెరిగారు. గత సంవత్సరం ప్రైవేటుకు వెళ్లిన విద్యార్థులు.. ఈ సంవత్సరం సుమారు 25మంది సర్వారం ప్రభుత్వ పాఠశాలలో చేరారు.

దాతల సహకారంతో..

విద్యార్థులకు దాతల సహకారంతో స్కూల్ బ్యాగులు, షూ, టైబె బెల్టులు అందజేశారు. స్పోర్ట్స్ డ్రెస్‌ను తల్లిదండ్రుల సహకారంతో సమకూర్చారు. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు కూడా ఐడీ కార్డులు ఏర్పాటు చేశారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ఉపాధ్యాయులు అదనపు తరగతులు తీసుకున్నారు. గైర్హాజరైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆటలపై ప్రత్యేక శిక్షణతోపాటు విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారు. పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. వీటితోపాటు ఉపాధ్యాయులంతా కలిసి సొంతంగా వలంటీర్‌ను ఏర్పాటు చేసి టీచర్ల కొరత లేకుండా చేశారు. డిజిటల్ క్లాస్ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు.

పాఠశాలలో సమస్యలు ఇవీ..

సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ సమస్యలు కూడా ఉన్నాయి. మరుగుదొడ్ల నిర్మాణాలు ఆదిలోనే నిలిచిపోయి విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. కిచెన్ షెడ్ ప్రారంభించి వదిలేశారు. దీంతో మధ్యాహ్న భోజన కార్మికులు ఆరుబయటనే వంటలు చేస్తున్నారు. పాఠశాలకు అదనపు తరగతి గదులు లేకపోవడంతో వరండాలోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. రెండు అదనపు తరగతి గదులు నిర్మించాల్సి ఉంది.

ప్రత్యేక తరగతులు నిర్వహించాం



సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలలో గత సంవత్సరం కంటే ప్రస్తుత సంవత్సరంలో ఎన్‌రోల్‌మెంటును సుమారు 40 మంది వరకు పెంచాం. ప్రైవేటుకు వెళ్లే విద్యార్థులు కూడా మా పాఠశాలలో చేరారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. దాతల సహకారంతో టై, షూ, బెల్టులు, ఇతర వసతులు ఏర్పాటు చేశాం. అదనపు తరగతి గదులు, బాత్‌రూం ఏర్పాటు చేయాలి.

– వీరాచారి, ప్రధానోపాధ్యాయుడు, సర్వారం పాఠశాల

కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలో నిర్వహించిన ఎస్‌ఆర్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్‌మీడియట్ దశలో వేసే ప్రతి అడుగు మంచి భవిష్యత్‌కు పునాది అవుతుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్ జూనియర్ కళాశాల, పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ దోనాల శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్ రెడ్డి, ఎస్‌ఆర్ ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపాల్ రూప, డీన్ కిశోర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపర్చండి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రమేష్

నల్లగొండ: వసతి గృహ విద్యార్థులకు వసతి సౌకర్యాలు మెరుగుపర్చాలని నల్లగొండ మండల ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల హాస్టల్ (సి)లో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల విద్యపై దృష్టి కేంద్రీకరించాలని హాస్టల్ నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు సూచించారు. హాస్టల్ సౌకర్యాలను ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు, అధికారులు కలిసి భోజనం చేశారు. సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఏ.సత్యనారాయణ, కేపీఎం జూనియర్ కాలేజ్ అధ్యాపకులు వేణుగోపాల్, సీహెచ్ లింగం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.

సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న చినపాక లక్ష్మీనారాయణ

గట్టుప్పల్ : కేంద్ర ప్రభుత్వ విధానాలపై సమరశీల ఉద్యమాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల్‌లో జరిగిన సీఐటీయూ గట్టుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశానికి లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గ పోరాటాలు ఆగవని హెచ్చరించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, కక్కునూరి రాము, ఏర్పుల సైదులు, ఇడెం వేదవతి, భీమగాని భవాని, రాణి, గంట నరసింహ, దుబ్బాక శంకరయ్య పెదగాని నరసింహ, రబ్బాని, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నల్లగొండ టూటౌన్: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



తిప్పర్తి : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నల్లగొండ టూటౌన్: విద్యాజ్యోతి ఉన్నత పాఠశాలలో 2004–2005 విద్యా సంవత్సరంలో ఎస్‌ఎస్‌సీ చదివిన విద్యార్థులు ఆదివారం నల్ల గొండలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించిన అనంతరం సామూహిక భోజనాలు చేశారు. కార్యక్రమంలో మందడి సైదిరెడ్డి, అజీమ్, భాస్కర్‌రావు, శ్వేతా, పారిజాత, అఖిల, శైలజ, దీపిక, శ్యామల, పుణ్యవతి, పార్వతి, సఫియా, అనురాధ, జ్యోతి వెంకటేశం, సుదర్శన్ శ్రీనివాస్, నరసింహ, రవీంద్రచారి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

సిలార్‌మియాగూడెంలో..

తిప్పర్తి : మండలంలోని సిలార్‌మియాగూడెం ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో తాత్కాలిక అటెండర్‌గా విధులు నిర్వహించిన లతీఫ్‌సాబ్‌కు పూర్వ విద్యార్థులు అంతా కలిసి లక్షా 5వేల 500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాజీ సర్పంచ్ చింతకుంట్ల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ లతీఫ్‌సాబ్ ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలలో అటెండర్‌గా పనిచేశారని తెలిపారు. అతడి ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనందున పూర్వ విద్యార్థులంతా కలిసి లతీఫ్ సాబ్‌కు ఆర్థిక సహాయం అందజేశాని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ లతీఫ్‌సాబ్ గ్రామంలో ఇంటింటికీ తిరిగి విద్యార్థులను పాఠశాలకు తీసుకువచ్చేవాడని తెలిపారు. లతీఫ్‌సాబ్ పాఠశాలకు తమను క్రమం తప్పకుండా తీసుకురావడంతో వివిధ స్థాయిల్లో స్థిరపడ్డామని అన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగారెడ్డి, వీరయ్య, చింతకుంట్ల సుదర్శన్‌రెడ్డి, ఎం.సైదులు, వెంకటేశ్వర్లు, పోతురాజు, రవి, వెంకన్న, లొడంగి వెంకన్న, యాదయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి

నకిరేకల్ : గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచాలని కోరుతూ ఈ నెల 15 నకిరేకల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం కోరారు. నకిరేకల్‌లో మూసీ రోడ్డులో జరిగిన పెన్షన్లదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు గాదె రాజు, వంటిపాక వెంకన్న, చిట్టిపాక అంజి, వంటిపాక అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: ఆసరా పింఛన్‌లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, పింఛన్‌దారులతో కలిసి సోమవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయ ముట్టడి నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



సీతామాధవి

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కొండూరు గ్రామానికి చెందిన విద్యార్థిని సీతామాధవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ ఆదివారం తెలిపారు. ఈ నెల 25 నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్‌లో జరిగే టోర్నమెంట్‌లో సీతామాధవి పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సీతామాధవిని తల్లిదండ్రులు జంగయ్య, పార్వతమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చిట్యాల: చెక్కులు అందజేస్తున్న కోనేటి యాదగిరి

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి పంపిణీ చేశారు. గుత్తా నర్సింహారెడ్డికి మంజూరైన రూ.లక్ష విలువ గల చెక్కు, సుంకరి నర్సింహకు మంజూరైన రూ.60 వేల విలువ గల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, నాయకులు పల్లపు బుద్ధుడు, పట్ల జనార్దన్, జనపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, మర్రి రమేష్, మేడబోయిన శ్రీను, బోయస్వామి, హరిప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: మండలంలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన పంజాల శృతికి మంజూరైన రూ.60 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం చెరువుగట్టు ఆలయ మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మేడబోయిన అంజయ్య , ఒరుగంటి మహేష్, డెంకెని చంద్రశేఖర్, ఈటబోయిన మహేష్, మేడబోయిన మల్లేష్, పంజాల శివ, గంధమల్ల రాజేష్, మేడబోయిన కళ్యాణ్ పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి స్థల పరిశీలన

నల్లగొండ టౌన్: నల్లగొండలోని ఉదయ సముద్రం సమీపంలో రామారం వెళ్లే దారిలో బస్ షెల్టర్ నిర్మాణానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ఆదివారం స్థలం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ బస్ షెల్టర్‌తో పాటు సీపీఎం నాయకుడు రుద్రాక్షి ఎర్రయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలో నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసుకుని పనులు పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, రుద్రాక్ష రామచంద్రయ్య, పేరం రామస్వామి, రుద్రాక్ష దుర్గయ్య, దొనకొండ రవికుమార్, పాలకూరి యాదయ్యలు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిందు యక్షగాన ప్రదర్శన

కనగల్: దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం గడ్డం స్వామి కళాకారుల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ జననం చిందు యక్షగాన ప్రదర్శన భక్తులను అలరించింది. శివుడు, పార్వతి, మన్మథుడు, హిమవంతుడు, మేనకల పాత్రలను యక్షగాన బృందం కళాకారులు పోషించిన తీరు ఆకట్టుకుంది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై యక్షగాన ప్రదర్శణ తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి, అర్చకులు గాదె ఉమామహేశ్వర్‌రావు, జినుకుంట్ల చంద్రయ్య, కూసం ఉపేందర్‌రెడ్డి, ఎన్.ఆంజనేయులు, జె నాగరాజు, అందాలు, మర్రి రాజు తదితరులు పాల్గొన్నారు.



యక్షగాన ప్రదర్శన చేస్తున్న కళాకారులు

యోగా సాధనతో మానసిక ప్రశాంతత



బహుమతులు అందజేస్తున్న భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: యోగా సాధనతో శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతాయనని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి యోగాసన పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ యోగా చేయాలన్నారు. అనంతరం విజేతలకు భూపాల్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ మనోహర్, ఎం సుధాకర్‌రెడ్డి, డాక్టర్ పుల్లారావు, సిరిగిరి వెంకట్‌రెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, సింగం రామ్మోహన్, యోగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ స్టాల్ ప్రారంభం

నల్లగొండ పట్టణంలో ఆదివారం చేనేత హస్త కళ హ్యాండ్లూమ్, హ్యాండిక్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ స్టాల్‌ను నల్లగొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం స్టాల్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్త్రాలు, వస్తువులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో స్టాల్ యాజమాని కె.ఉమేష్, రేగట్టె మల్లికార్జునరెడ్డి, సింగం రామ్మోహన్, బోనగిరి దేవేందర్, అనిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మాట్లాడుతున్న వెంకటేశం

నకిరేకల్ : ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లోని డీటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం జరిగిన జోనల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకులు, కడెయం మహేశ్వర్, టి.వెంకటేశ్వర్లు, జగతి, పోతుల గోపాల్, సైదులు, యాదగిరి, యాకుబ్ అలీ, విద్యాసాగర్‌రెడ్డి, అంజయ్య, నగేష్, జనార్దన్‌రెడ్డి, భూపాల్, వెంకటయ్య, వెంకటాచారి, యాదయ్య, శేషగిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనం

నల్లగొండ టౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలో ఆదివారం ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనానికి డాక్టర్ బెల్లి యాదయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలన్నారు. దొడ్డి కొమరయ్య, చాకలి అయిలమ్మ పోరాట గాథలు విద్యార్థులకు పాఠ్యాంశాలుగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. గతాన్ని తెలుసుకోకుండా భవిష్యత్ నిర్మించలేమన్నారు. అక్కినపల్లి మీనయ్య, మేరెడ్డి యాదగిరిరెడ్డి , బైరెడ్డి కృష్ణారెడ్డి, అలుగుబెల్లి రామచంద్రారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, పాలడుగు నాగార్జున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లి యాదయ్య

సాయుధ పోరాట యోధుల సేవలు మరువలేనివి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మునుగోడు: పలివెల గ్రామంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు: నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మునుగోడు మండలంలోని పలివెల, కొరటికల్ గ్రామాల్లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కొండవీటి బుచ్చిరెడ్డి, గురునాథ్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, మిర్యాల లింగయ్యల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సాయుధపోరాట యోధుల వల్లే దున్నేవాడికి భూమి దక్కడంతో పాటు వెట్టిచాకిరీ విముక్తి కలిగిందన్నారు. కార్యక్రమంలో కొండవీటి సునీల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, సీపీఐ కార్యవర్గ సభ్యుడు గుర్జ రామచంద్రం, తిరిపారి వెంకటేశ్వర్లు, బొల్గూరి నర్సింహ, చాపల శ్రీను, మందుల పాండు, రమేష్, గోసుకొండ లింగయ్య, జాని పాల్గొన్నారు.

రజాకార్లను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్టులదే

మర్రిగూడ: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నిజాం నవాబును, రజాకార్లను తరిమికొట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే అని సీపీఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఆదివారం మర్రిగూడ మండలంలోని తిరగండ్లపల్లి గ్రామంలో సాయుధ పోరాట అమరవీరులు మామిల్ల లింగయ్య, ఎలిమినేటి రాంరెడ్డి స్మారక స్థూపాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు జక్కల అంజయ్య, అలవాల నరసింహ, చల్లా పాండురంగారావు, జిల్లా బాలకిషన్, కొట్టం యాదయ్య, శిరసవాడ నరసింహ, సత్తయ్య, నరసింహ, శేఖర్, అమరవీరుల కుటుంబసభ్యులు మామిళ్ల లక్ష్మయ్య, మల్లేష్, వెంకటేష్, అనిల్, శ్రీనివాస్, కార్తీక్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నకిరేకల్ : కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం కోరారు. నకిరేకల్‌లో సీపీఎం కార్యాలయంలో ఆదివారం జరిగిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు కాక, పనికి సరైన కూలీ రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. టి.రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు సైదులు, వనజ పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. మట్టి పోయడం మరిచారు



సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయకుండా వదిలేసిన దృశ్యం

కేతేపల్లి: మండల కేంద్రంలోని రేషన్ దుకాణం వద్దకు వెళ్లే దారిలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు వెచ్చించి సీసీ రోడ్డు వేయించారు. అడుగు ఎత్తులో నిర్మించిన ఈ రోడ్డుకు ఇరుపైపులా మట్టి పోయడం మరిచారు. ప్రతి నెలా వందలాది మంది రేషన్ లబ్ధిదారులు రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు ఇక్కడకు వస్తుంటారు. ఈ రోడ్డుపై కాలి నడకన వెళ్లేవారు, ద్విచక్ర వాహనదారులు ఎదురుగా మరేదైనా వాహనం వచ్చినప్పుడు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదవశాత్తు కింద పడినప్పుడు పదునుగా ఉన్న రోడ్డు అంచులు గీసుకుని గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.